సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
శుక్రవారం, జూన్ 07, 2024

# రేపు చేపమందు పంపిణీ



- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో విస్తృతంగా ఏర్పాట్లు
- 80 ప్రత్యేక బస్సులను వేసిన టీజీఆర్టీసీ

2 లో

తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) : హైదరాబాద్‌లో చేపమందు ప్రసాదం అందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆస్తమాతో సహా శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ చేప మందు కొన్ని దశాబ్దాల కాలంగా ఉచితంగా పంపిణీ చేయబడుతుంది. అందులో భాగంగా ఈ ఏడాది కూడా చేప ప్రసాదం అందించనున్నారు. ఈనెల 8వ తేదీ నుంచి నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపల ప్రసాదం పంపిణీ చేయనున్నారు.

# ఇది ఆరంభం మాత్రమే



- తెలంగాణ ప్రజల గుండె చప్పుడై పనిచేస్తాం
- తెలంగాణలో బీజేపీ రాజకీయ ప్రత్యామ్నయంగా మారింది
- అమిత్ షా పై రేవంత్ సర్కార్ తప్పుడు ప్రచారం చేపట్టింది
- రేవంత్ సర్కార్ పై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ కిషన్‌రెడ్డి

3 లో

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్ : 99854 44342




2 లో

## ముగిసిన ఎన్నికల కోడ్




## ముగిసిన ఎన్నికల కోడ్

**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** ఎన్నికల కోడ్ ముగిసింది. ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడంతో ఎన్నికల కోడ్ ను ఎత్తివేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. గురువారం సాయంత్రం 6 గంటలతో ఎన్నికల కోడ్ ముగిసినట్టు అందులో పేర్కొన్నది. మార్చి 16వ తేదీ మధ్నాహ్నం 3 గంటలకు సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన విషయం విధితమే. దాదాపు 51 రోజుల పాటు దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలయ్యింది.



## అల్పాహారం పంపిణీ

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** వైశాఖ అమావాస్యను పురస్కరించుకుని నేడు విద్యానగర్‌లో శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి పారిశుధ్య కార్మికులకు అల్పాహారం మరియు మజ్జిగ వితరణ చేశారు. విశేషమైన రోజుల్లో తాము పేదలకు అన్నదానం, అల్పాహారం వితరణ చేస్తుంటామని, ఆకలి తీరిన తర్వాత వారి కళ్ళల్లో కనిపిం చే తృప్తి, వారి నోటి నుంచి వచ్చే ఆశీర్వాదం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, లలిత, మాధవి పాల్గొన్నారు.



## సర్కారు బడికి పంపాలి

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల శివనగర్ ప్రధానోపాధ్యాయులు మోతిలాల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడారు. సర్కారు బడిలోనే అన్ని వసతులు ఉన్నాయన్నారు. పిల్లలను సర్కారు బడికి పంపాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ గోవిందరావు, శంకర్ గౌడ్, నసీరుద్దీన్, శ్రీహరి, నారాయణ, ప్రభాకర్, సత్యకుమారి, ఆంజనేయులు, రమేష్, వెంకటస్వామి పాల్గొన్నారు.

# రేపు చేపమందు పంపిణీ

- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో విస్తృతంగా ఏర్పాట్లు
- 80 ప్రత్యేక బస్సులను వేసిన టీజీఆర్టీసీ



**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** హైదరాబాద్‌లో చేపమందు ప్రసాదం అందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆస్తమాతో సహా శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ చేప మందు కొన్ని దశాబ్దాల కాలంగా ఉచితంగా పంపిణీ చేయబడుతుంది. అందులో భాగంగా ఈ ఏడాది కూడా చేప ప్రసాదం అందించనున్నారు. అయితే, మృగశిరకార్తె ప్రారంభం కానున్నందున ఈనెల 8వ తేదీ నుంచి నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపల ప్రసాదం పంపిణీ చేయనున్నారు. బత్తిన కుటుంబీకుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా చేపమందు అందించనున్నందున అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ చేపమందు ఆస్తమా రోగులకు దివ్య ఔషధంలా పనిచేస్తుందన్న ప్రచారం నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున జనం పోటెత్తారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కౌంటర్లు ఏర్పాటు చేసి సీక్వెన్షియల్ ఆర్డర్‌లో ఈ మందును అందజేస్తారు. మృగశిరకార్తె రోజున అందించే ఈ చేపమందు ప్రసాదం కోసం ముందురోజు రాత్రి వచ్చి క్యూ లైన్లలో జనాలు వేచి ఉంటారు. చేప నైవేద్యంలో ఉపయోగించే మిశ్రమాన్ని బత్తిన కుటుంబీకులు ఉచితంగా అందజేస్తారు. అయితే చేప పిల్లలను సొంతంగా కొనుగోలు చేయాలి. ఇందుకోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ ఆవరణలోని ప్రత్యేక స్టాళ్లలో కొర్రమీను చేప పిల్లలను విక్రయిస్తారు. మృగశిరకర్త నుండి వాతావరణంలో మార్పులు సంభవిస్తాయి. వర్షంతోపాటు చల్లటి గాలులు వీస్తుండటంతో ఆస్తమా రోగులు ఇబ్బంది పడుతుంటారు. అందుకే మృగశిరకార్తె ప్రారంభం రోజున ఈ మందు పంపిణీ చేస్తారు.

### ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు ప్రత్యేక బస్సులు

చేపమందు ప్రసాదం పంపిణీ చేయనున్న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ 80 ప్రత్యేక బస్సులను టీజీ ఆర్టీసీ వేసింది. హైదరాబాద్, కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లు, ప్రధాన బస్ స్టేషన్లు, విమానాశ్రయం నుంచి ప్రత్యేక బస్సులు నడవనున్నాయి. దిల్‌సుఖ్‌నగర్, అఫ్జల్‌గంజ్ నుండి వచ్చే సాధారణ బస్సులు, జీపీవో ద్వారా నాంపల్లి అంతకు మించి నడిచే బస్సులు కూడా అప్ ట్రిప్‌లో గాంధీ భవన్ మీదుగా నడపబడతాయి. దిల్ సుఖ్ నగర్ -7, ఎన్జీవోస్ కాలనీ-7, మిధాని-7, ఉప్పల్ 7, చార్మినార్-5, గోల్కొండ-5, రాంనగర్-5, రాజేంద్రనగర్-7, రిసాలబజార్-5, ఈసీఐఎల్ ఎక్స్ రోడ్లు - 5, పటాన్ చెరు-5, జీడిమెట్ల-5, కేబీహెచ్ బీ కాలనీ-5, గచ్చిబౌలి-5 కలిసి మొత్తం 80 బస్సులను టీజీ ఆర్టీసీ నడపనుంది.

# సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలు ప్రశాంతం

- పోలింగ్ 77 శాతం
- బీఆర్ఎస్ ప్యానల్ ఆదిక్యం
- ప్రభావం చూపని కాంగ్రెస్, బీజేపీ
- అధ్యక్ష పీఠం కోసం ఆశావహులు

**తెలంగాణ, (సిరిసిల్ల ) :** ది సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి. పార్టీలకు అతీతంగా జరగవలసిన ఎన్నికలు ముందు నుంచి పార్టీల రంగు పులుముకున్నాయి. ఎన్నికల్లో పోటీ చేయడం కోసం భారత రాష్ట్ర సమితి, తమ ప్యానెల్ ద్వారా పోటీ చేస్తున్న డైరెక్టర్లను ముందుగానే ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ నుంచి తమ ప్యానెల్ నుంచి పోటీ పడ్డారు. భారతీయ జనతా పార్టీ సైతం ప్యానల్ గా ఏర్పడి ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొంది. మొత్తం 6,177 మంది సభ్యుల,12 మంది డైరెక్టర్లకు గాను 61 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం పోలింగ్ శాతం 77 కాగా 4755 మంది సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం నుండే బ్యాంకు వద్ద డైరెక్టర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థుల జోరుగా ప్రచారం నిర్వహించారు. అత్యల్పంగా ఒకటవ జోన్ లో 289, అత్యధికంగా 12వ జోన్లో 487 ఓట్లు పోలయ్యాయి.భారీ బందోబస్తు మధ్య ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని అధికారులు తెలిపారు. గెలిచిన వారిలో రాపేల్లి లక్ష్మీనారాయణ, గుడ్ల సత్యానంద్, చొప్పదండి ప్రమోద్, అడ్డగట్ల మురళి, పార్టీ కుమార్ రాజు, బుర్ర రాజు, వేముల సుక్కమ్మ, అడ్డగట్ల దేవదాస్, ఎలగందుల శంకర్, వలస హారిని, పత్తిపాక సురేష్, కోడం సంజీవ్ లు ఉన్నారు.

### అధ్యక్ష పీఠం కోసం ఆశావహులు

ఎన్నికల్లో గెలుపొందిన వారిలో అత్యధికంగా బిఆర్ఎస్ నుంచి గెలుపొందిన డైరెక్టర్లు 8 మంది ఉన్నారు. అధ్యక్ష పీఠ కోసం గెలుపొందిన డైరెక్టర్లు ఎవరికి వారు తమని వరిస్తుందనే నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. గెలుపొందిన వారిలో రాపేల్లి లక్ష్మీనారాయణ, పలువురు సహా పలువురు ఆశావాహుల జాబితాలో ఉన్నట్లు తెలుస్తుంది. చివరికి అధ్యక్ష పీఠం ఎవరికి దక్కుతుందో అన్న స్పష్టత రావాల్సింది.





# ఇది ఆరంభం మాత్రమే

- తెలంగాణ ప్రజల గుండె చప్పుడై పనిచేస్తాం
- తెలంగాణలో బీజేపీ రాజకీయ ప్రత్యామ్నయంగా మారింది
- అమిత్ షా పై రేవంత్ సర్కార్ తప్పుడు ప్రచారం చేపట్టింది
- రేవంత్ సర్కార్ పై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ కిషన్‌రెడ్డి





**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** లోక్ సభ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో బీజేపీ ఎదుగుదలకు ఆరంభం మాత్రమేనని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సామ, భేద, దాన, దండోపాయాలు ప్రయోగించినా.. తమ పార్టీ అభ్యర్థిపై అసభ్య పదజాల ప్రయోగించినా.. బీజేపీ కార్యకర్తలను బెదిరించినా.. ప్రజలు బీజేపీకే పట్టం కట్టారని ఆయన తెలిపారు. గతంలో రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన.. మల్కజిగిరిలో ఈటల రాజేందర్ దాదాపు 3.5 లక్షల మెజారిటీతో గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తొండి అట ఆడిందని, బీజేపీ పై తప్పుడు ప్రచారాలు చేసిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ముసుగులో మజ్లిస్ పార్టీ సికింద్రాబాద్ లో పోటీ చేసిందన్నారు. నాంపల్లి నియోజకవర్గాన్ని గమనిస్తే.. ఈ విషయం స్పష్టమవుతుందన్నారు. తెలంగాణలో బీజేపీ రాజకీయ ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ తెలంగాణ ప్రజలకు గుండె చప్పుడై పనిచేస్తుందన్నారు. గురువారం ఢిల్లీలో మీడియాతో కిషన్ రెడ్డి మాట్లాడారు.. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తమ ఉనికిని కోల్పోయిందన్నారు. బీఆర్ఎస్ 14 చోట్ల 3వ స్థానానికే పరిమితమై, 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయిందని ఎద్దేవా చేశారు. ఖమ్మం, మహబూబాబాద్ తప్ప మిగిలిన చోట్ల మూడో, నాలుగో స్థానానికి పడిపోయిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ స్థానాలు గెలిచిన చోట్ల కూడా ఈసారి ఓట్లు తగ్గాయన్నారు. ఆయా స్థానాల్లో బీజేపీ పుంజుకుందన్నారు. విద్యావంతులు, కవులు, ఉద్యమకారుల ఆకాంక్ష కూడా ఇదే అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో మేం 8 చోట్ల గెలిచామన్నారు. మరో 6 చోట్ల రెండో బలమైన ప్రత్యామ్నాంగా నిలిచామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో తమ పార్టీ అభ్యర్థి డీకే అరుణ గెలిచారని అన్నారు. బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి సర్కార్ పై అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తారో అని ఆయన ప్రశ్నించారు. కేంద్రమంత్రి అమిత్ షా పై కేసు తప్పుడు కేసును రేవంత్ సర్కార్ పెట్టిందని ఆయన ధ్వజమెత్తారు. అధికార కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఊహించనిరీతిలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం సంతోషకరమని కిషన్ రెడ్డి అన్నారు.

## నిరుపేదలకు, గర్భిణుకు సేవ చేయాలనే 'ఆశ'

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన "ఆశ వర్కర్లు" ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని కలిసి దుండిగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిహెచ్ఎంసి పరిధిలోని ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని గర్భిణీ స్త్రీలకు ప్రసూతి నిర్వహించాలంటే నగరంలోని నీలోఫర్ వంటి ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందని, ఒక్కోసారి అత్యవసర పరిస్థితుల్లో రాత్రిపూట గర్భిణీ స్త్రీలకు ప్రసవం నిర్వహించడం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి ఎన్నో అవస్థలు పడుతున్నామన్నారు. ఇప్పటికే గాగిల్లపూర్, దుందిగల్ ప్రాంతాల్లో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని వీటిలో ఒకదానిని జిహెచ్ఎంసీ పరిధిలోకి మారిస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ ప్రాంతంలోని ప్రాంతంలోని గర్భిణీ మహిళల ప్రసవాల కోసం మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి ప్రత్యేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేనందున సుదూర దూరాలకు వెళ్లాల్సి వస్తుందని, అదే జిహెచ్ఎంసీ పరిధిలో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే గర్భిణీ స్త్రీలతో పాటు ఆశా వర్కర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ నిరుపేదలకు, గర్భిణుల కోసం ఎంతో ఉపయోగపడే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానన్నారు.






## పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై సమీక్ష సమావేశం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** గత నెల 13న జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడగా, కోరుట్ల సెగ్మెంట్ ఫలితాలపై సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో కోరుట్ల మండల స్థాయి కార్యకర్తలు వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు పార్టీలో వివిధ హోదాలో ఉన్న నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో పోటీ చేసిన ధర్మపురి అరవింద్ ఆ ఎన్నికలలో తాను డబ్బులు పంపిణీ చేయక ఓడిపోయానని ఎన్నికల అనంతరం ప్రకటించారని మరి ఈరోజు ఎన్ని డబ్బులు పంపిణీ చేసి గెలిచాడు అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు కోరుట్ల శాసనసభ్యుడు ఆరుమాసాల కింద ఎన్నికై ఈరోజు నియోజకవర్గంలో తన పార్టీని మూడవ స్థానానికి దిగజార్చుకున్నాడని, బిజెపితో టిఆర్ఎస్ పార్టీ కుదుర్చుకున్న చీకటి ఒప్పందంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ బిజెపికి ఓట్లు వేయించి, ధర్మపురి అరవింద్ గెలుపుకు కారణమయ్యారని ఆయన అన్నారు. జీవన్ రెడ్డి లాంటి మంచి నాయకుడు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైతే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుంది అని తాము భావించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని మునుముందు మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని కార్యకర్తలు ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, కేడీసీసీ మాజీ డైరెక్టర్ నాగనూరి గంగాధర్ గౌడ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రామచంద్ర రావు, మాజీ సర్పంచులు నరసయ్య, రమేష్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాదిక్, మాజీ ఉపసర్పంచ్ రంజిత్ రెడ్డి, ధనని లక్ష్మణ్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు పార్టీలోని వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### బాధిత కుటుంబానికి పరామర్శ

**తెలంగాణ ప్రభ, (పాలేరు) :** కుసుమంచి మండలం లోని పోచారం గ్రామంలో మాజీ ఎంపీపీ రామ సహాయం వెంకట్ రెడ్డి తల్లి రామ సహాయం పద్మమ్మ ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం పోచారంలోని వారి స్వగ్రామానికి వెళ్లి వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు ఈకార్యక్రమంలో కల్లూరు గూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు రావు, సురేష్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

### ఈత చెట్లను తొలగిస్తే సహించేదే లేదు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో చెరువుకట్టకు ఆనుకొని ఉన్న ఈత చెట్లను అక్రమంగా చెట్లను తొలగించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర గీత పని వాళ్ళ సంఘం రాష్ట్ర కార్యదర్శి విట్టల్ గౌడ్, గీత కార్మికుల బృందం వెంటనే స్పందించి ఈత చెట్లను తొలగిస్తున్న జెసిబిని అడ్డుకొని చెట్లను తొలగించడం నిలిపివేశారు. ఎక్సైజ్ నిబంధన ప్రకారం ఈత చెట్టును తొలగించాలంటే ఎక్సైజ్ అధికారుల ద్వారా అనుమతులు తీసుకొని ఉండాలన్నారు.లేనియెడల ఈత చెట్టు తొలగించిన వారిపై పీడియాట్ చట్టం ద్వారా కేసు నమోదు అవుతుందని తెలిపారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి మొదటి విడుతగా రూ.13,16,550 మొదటి విడతగా లబ్దిదారులకు అందజేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని చందాపూర్ గ్రామ శివారులో గల ఎస్ బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో గత నెల రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో వృత్తి చెందిన దయానంద్ కుటుంబానికి సంగారెడ్డి జిల్లా కార్మిక శాఖ అధికారి రవీందర్ రెడ్డి గారి ద్వారా ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ తాజా మాజీ సర్పంచ్ కొన్నాళ్ల వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు ఎండి అజిత్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** ఈనెల 10వ తారీకు మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ కరీంన గర్ అధ్యక్షులు సత్యనారాయణ జన్మదిన సందర్భంగా గురువారం ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీరాఘవేంద్ర హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో బీపీ, షుగర్, రక్త పరీక్ష, ఇతరాత్ర పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్, బాలపోచయ్య, కర్ణాకర్‌రెడ్డి, బడుగు లింగం, సురేందర్ రెడ్డి, జమాల్, ఎర్రోజు సంతోష్, మల్లేశం, సాయివర్మ, యశ్వంత్, యాస తిరుపతి, తట్ల వీరేశం, చింతలపల్లి వెంకటేశ్వర రావు, భవాని తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- అభ్యర్థులు పరీక్ష కేంద్రాన్ని ఒక రోజు ముందే చూసుకోవాలి
- ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్ష కేంద్రాలలోకి అనుమతి లేదు
- టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ఈ నెల 9 వ తేదీన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని టీజీపీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి సూచించారు. ఈ నెల 9 వ తేదీన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై హైదరాబాద్ లోని టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి ఛైర్మెన్ మహేందర్ రెడ్డి అన్ని జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, అడిషనల్ ఎస్పీలు, రీజినల్ కో ఆర్డినేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం సమీక్షించారు ఈ సందర్భంగా టీజీపీఎస్సీ ఛైర్మెన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 9వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మధ్యాన్నం 1.00 గంట వరకు కొనసా గే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1000 సెంటర్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ పరీక్షకు దాదాపు 4 లక్షలకు పైగా మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. టీజీపీఎస్సీ నుంచి వచ్చే పరీక్ష పత్రాలు, ఓఎం ఆర్ షీట్లు జాగ్రత్తగా భద్రపర్చాలని, కేంద్రం వద్ద సీసీ కెమెరాలు ఉండాలని, పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష నిర్వహించే రోజున పోలీస్ బందోబస్తు మధ్య పరీక్ష పేపర్లను తరలించాలని, పూర్తి అయిన తర్వాత అలాగే వాటిని తిరిగి పంపాలని ఆదేశించారు. కేవలం చీఫ్ సూపర్ ఇండెంట్ మినహా ఎవరూ పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్ తీసుకెళ్లవద్దని స్పష్టం చేశారు. పరీక్ష విధులు నిర్వర్తించే అబ్జర్వర్, రూట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు ఇతర సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో మహిళలు, పురుషులకు వేరువేరుగా తనిఖీ గదులు ఏర్పాటు చేయాలని, ఈ మేరకు పోలీస్ సిబ్బందిని నియమించాలని సూచించారు.

## జిల్లాలో 15 కేంద్రాలు

జిల్లాలో 4699 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా జి ల్లాలో 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అదనపు కలెక్టర్, నోడల్ ఆఫీసర్ పూజారి గౌతమి తెలిపారు. ప్రిలిమ్స్ పరీక్షకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా నెలకొల్పిన కంట్రోల్ రూమ్ 93986 84240 నంబర్ కు ఫోన్ చేయవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రంవద్ద మంచినీరు, టాయిలెట్లు సక్ర మంగా ఉండేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్టీసీ అధికారులు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ సరఫరా లో ఎలాంటి లోపం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షలకు ఏర్పా టు చేయాలని సూచించారు. అందరూ కలిసి సమన్వయంతో పరీక్షను విజయ వంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.

## ముందుగానే చేరుకోవాలి

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష కేంద్రాన్ని ఒక రోజు ముందే చూసుకోవాలని అదనపు కలెక్టర్, నోడల్ ఆఫీసర్ పూజారి గౌతమి సూచించారు. పరీక్ష జరిగే రోజు ఉదయం 9.00 గంటల వరకు కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఉదయం 10.00 గంటల తర్వాత అనుమతి ఉండదని స్పష్టం చేశారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, ఆర్డీఓ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్, పర్యవేక్షకులు వేణు పాల్గొన్నారు.

# చేప ప్రసాదానికి ఉబ్బసం తగ్గుతుందా?

హైదరాబాద్ లోని బత్తిని సోదరులు ఉబ్బస రోగులకు అందించే మందు 'చేపమందు'గా ప్రచారం పొందింది. వారసత్వంగా ఆ మందును పంపిణీ చేస్తున్న బత్తిని కుటుంబీకులు ఆ మందును ఏ ఏ పదార్థాలతో తయారు చేస్తున్నది ఎన్నడూ ప్రకటించలేదు. మందు పేరిట చేప నోట్లో ఆ పదార్థాన్ని పెట్టి మింగించడం వల్ల ఉబ్బస రోగులకు ఏ రకమైన మేలు జరుగుతోందన్న దానిపై ఎన్నడూ ప్రయోగాలు, పరిశీలనలు కూడా జరిగిన దాఖలాలు లేవు. పైగా, ఆ మందును ప్రత్యేకించి మృగశిర కార్తె రోజునే అందజేయడానికి గల కారణాలపై ఎన్నడూ అధ్యయనం జరగలేదు. కేవలం ప్రజల నమ్మిక, విశ్వాసం ఆధారంగానే దానికి ప్రచారం లభించి పలు రాష్ట్రాల ప్రజలు చేప మందు కోసం ఎగబడేవారు. ప్రభుత్వాలు కూడా ప్రజల విశ్వాసానికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని రంగంలోకి దింపి చేప పిల్లల సరఫరా నుంచి సకల ఏర్పాట్లను పర్యవేక్షించేవి. వాస్తవానికి చేప మందు పంపిణీ'డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ యాక్ట్ 1940', డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ యాక్ట్ 1954'ల పరిధిలోకి వచ్చే అంశమైనా సంబంధిత యంత్రాంగం ఎన్నడూ దృష్టి పెట్టలేదు. సైన్స్ ప్రచారవాదులైన జనవిజ్ఞాన వేదిక వారు దీనిపై ఎప్పటినుంచో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న కానీ ప్రభుత్వాలు పట్టించుకోలేదు. చివరకు జన విజ్ఞాన వేదిక వారు చేప మందు పంపిణీ కోర్టులో కేసు వేయడం దీనిపై చర్చ మొదలైంది. ఈ చేప మందు ప్రసాదాన్ని బత్తిన వీరన్న గౌడ్ అనే ఆయన 1847 లో ప్రారంభించారట. అప్పటినుంచి ఆ కుటుంబీకులు దీన్ని వారసత్వంగా



పంపిణీ చేస్తూ వస్తున్నారు. ఈ మందులో పాలపిండి, ఇంగువ, బెల్లం పసుపుతో పాటు కొన్ని వనమూలికలు ఉంటాయట. దీని తయారీకి బావి నైరే వాడతారట. బహుశా తొలినాళ్లలో రక్షిత నీరు లభించక బావినీరే వాడి ఉంటారు. అది ఆచారంగా మారిపోయి ఉండొచ్చు. సాధారణంగా ఏదేని మందును రోగులకు ఇవ్వాలంటే ఆ మందులో వాడిన పదార్థాల వివరాలు దానిపై వ్రాసి ఉండాలి. ఆ మందు పై ప్రయోగం, పరిశీలన నిర్ధారణ వంటివి ఏమైనా జరిగితే మంచి, చెడు ఫలితాలను కూడా రోగులకు అందుబాటులో ఉంచాలి. చేపమందుకు సంబంధించి ఈ వివరాలు లేకపోయినా, ప్రజల విశ్వాసమే కారణంగా చూపి ప్రభుత్వాలు బత్తిని సోదరులకు అన్ని రకాలుగా సహాయపడుతూ, చివరకు కొత్త స్థలాన్ని శాశ్వతంగా వారికి కేటాయించడానికి కూడా సిద్ధపడ్డాయి. దీంతో ఆ మందులోని శాస్త్రీయతను నిగ్గు తేల్చాలని జనవిజ్ఞాన వేదిక హైదరాబాదులోని సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించింది. ఆ మందును ప్రయోగశాలకు పంపిస్తే ఉబ్బసం (ఆస్తమా) రోగులపై పనిచేసే ఏ మందు అందులో లేదని తేలింది. దాంతో కోర్టు ఇకపై దాన్ని చేప మందు గా ప్రచారం చేయడానికి వీలులేదని గత్యంతరం లేక బత్తిన సోదరులు దాన్ని చేప ప్రసాదంగా ప్రకటిస్తామని అంగీకరించారు.

ఈ మందు తయారీకి ముందు బత్తిన సోదరులు పూజలు చేయడం, మాంసాహారులకు చేపతోను, శాఖాహారులకు బెల్లం తోను దీన్ని ఇస్తుండడంతో దీనికి మతం రంగు పిలవడం జరిగింది. ఇంతటితో ఆగకుండా సిటీ సివిల్ కోర్టు చేప పిల్లల రవాణాకు నిలువకు మంచి నీటిని వాడాలని ప్రసాదం పేరిట నోట్లో వేసిన ప్రతిసారి అంటు వ్యాధుల్ని నివారించేందుకు చేతులు కడుక్కోవాల్సిందే అని అంక్ష లు విధించింది. అయినా జనం కొందరు నేటికీ చేప ప్రసాదాన్ని ఉబ్బస వ్యాధికి మందుగానే భావిస్తూనే ఉన్నారు. కొందరు ప్రతి ఏటా దీనికోసం వస్తున్నారంటే ఇది వారి వ్యాధిని తగ్గించక లేక పోతుందని అర్థం. ఇలాంటి వాటికి ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమంటే కల్వరి ఆయిల్ కంపెనీకి ప్రభుత్వాలు సాయపడితే ఎలా భావిస్తామో దీన్ని అలాగే భావించాలని అర్థం. రాజ్యాంగంలోని 51 ఏ (హెచ్) తుంగలో తొక్కుతున్న పాలకులు ప్రజల విశ్వాసాలకు పెద్దపీట వేసి తమ పబ్బం కడుకోవాలని చూచినంతకాలం ఇలాంటి ప్రసాదాల పంపిణీ జరుగుతూనే ఉంటుంది. జన విజ్ఞాన వేదిక వారి ప్రచారం అనంతరం హైదరాబాద్ వచ్చే రోగుల సంఖ్య తగ్గుముఖం పట్టిన గాని బత్తిన సోదరుల దుకాణం మూతపడలేదంటే మూఢ విశ్వాసాలు మనుషులపై ఎంతటి బలమైన ప్రభావాన్ని చూపుతాయో అర్థం చేసుకోవచ్చు.




వ్యాసకర్త
సి. రామరాజు
జనవిజ్ఞాన వేదిక, రాష్ట్ర కమిటీ సభ్యులు
+91 9441 967 100

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
5 | శుక్రవారం 07.06.2024

# కృతిశెట్టి కెరియర్‌కి 'మనమే' హెల్ప్ అయ్యేనా?

తెలుగు తెరపైకి తారాజువ్వలా దూసుకొచ్చిన హీరోయిన్స్ జాబితాలో కృతి శెట్టి పేరు కూడా కనిపిస్తుంది. సాధారణంగా కొత్తగా వచ్చిన హీరోయిన్స్ కి ఫస్టు సినిమాతోనే హిట్ పడటం కష్టం. అందునా హ్యాట్రిక్ హిట్ పడటం మరింత అరుదు. అయితే ఈ రెండు విషయాలు కృతి శెట్టి విషయంలో చాలా తేలికగా జరిగిపోయాయి. తొలి సినిమాతోనే 100 కోట్లను కొల్లగొట్టిన రికార్డు ఆమె ఖాతాలో ఉంది. ఇక టాలీవుడ్ ను కొంతకాలం పాటు నాన్ స్టాప్ గా దున్నేస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఆ తరువాత చేసిన మరో మూడు సినిమాలు ఆమెను అంతే స్పీడ్ తో వెనక్కి నెట్టేశాయి. వరుసగా ఎదురైన పరాజయాలు, ఆ తరువాత రావలసిన ఆఫర్ల దూకుడును తగ్గించాయి.

అలా కొంత గ్యాప్ తీసుకున్న కృతి శెట్టి, మళ్లీ 'మనమే' అనే సినిమాతో ప్రేక్షకులను పలకరించ డానికి సిద్ధమవుతోంది. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఆమె శర్వానంద్ తో కలిసి నటించింది. రేపు థియేటర్లకు ఈ సినిమా రానుంది. ఫ్యామిలీ ఆడియన్స్ ను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ సినిమా, ఆమె కెరియర్ కి ఎంతవరకూ హెల్ప్ అవుతుందనేది చూడాలి.

